

చిక్కడపల్లిలోని నగర గ్రంథాలయాన్ని శనివారం రాజ్యసభ సభ్యుడు మందాడి అనిల్‌కుమార్‌యాదవ్ సందర్శించారు. హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి ఎంపీ అనిల్‌తో పలు అంశాలపై చర్చించారు. –చిక్కడపల్లి

ఎస్సైగా పదోన్నతి



పూజారి తిరుపతి

కవాడిగూడ: దోమలగూడ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పూజారి తిరుపతి ఎస్సైగా పదోన్నతి పొందారు. 1984లో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరి 2012లో హెడ్ కానిస్టేబుల్, 2018 ఏఎస్సైగా ఈ నెల 20న ఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను పోలీస్ శాఖలో 41 ఏళ్లుగా విధులు నిర్వహిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు బాధ్యత పోషిస్తున్నానన్నారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు, నేరాల నియంత్రణకు కృషి చేస్తానన్నారు.

గుసుల్‌ఖానా ప్రారంభం



ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్‌లోని అడిక్‌మెట్ ఫ్లై ఓవర్ కింద గల ఖబ్రస్థాన్‌లో నూతనంగా నిర్మించిన వాజు, గుసుల్‌ఖానాలను శనివారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. గతంలో ముస్లిం మత పెద్దలు పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో నియోజకవర్గం అభివృద్ధి నిధులతో వీటిని నిర్మించారు. ఈ కార్యక్రమంలో ముఠా జైసింహ, బల్లా శ్రీనివాస్‌రెడ్డి, శ్యామ్‌సుందర్, యూనిస్, జహంగీర్, అబ్బు, కొండపల్లి మాధవ్, మహమూద్, సురేందర్, రాజు, అహ్మద్ పాల్గొన్నారు.

ప్రత్యేక నోటిఫికేషన్‌కు వినతి



కవాడిగూడ: విద్యాశాఖలోని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం గ్రూప్ వన్‌తో కలిపి కాకుండా ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డికి శనివారం సాంఘిక శాస్త్ర ఫోరం నేతలు డాక్టర్ నాగయ్య, బాలాజీ, రమేష్ నేతృత్వంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థకు నోటిఫికేషన్ ఆయువు పట్టు వంటిది కనుక ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

ముషీరాబాద్: సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 25న ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే ప్రకృతి ఆరోగ్య మహాసభలను జయప్రదం చేయాలని పలువురు ఆరోగ్య అభిమానులు విజ్ఞప్తి చేశారు. శనివారం మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. మహాసభకు ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు, కవి, గాయకుడు జయరాజు, జలసాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దుచ్చెర్ల సత్యనారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఖాసీం హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, వీరారెడ్డి, లింగయ్య, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, సుధాకర్, జైపాల్‌రెడ్డి, రాకేష్, నగేష్ పాల్గొన్నారు.

వైజ్ఞానికవేత్త జయంత్ నార్లికర్



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రఖ్యాత ఖగోళ వైజ్ఞానిక వేత్త, పద్మ విభూషణ్ జయంత్ నార్లికర్ సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి కన్వీనర్ టి.రమేష్ మాట్లాడుతూ.. 27 ఏళ్లకే పద్మ విభూషణ్ అవార్డు సాధించిన గొప్ప వైజ్ఞానిక వేత్త జయంత్ నార్లికర్ అని కొనియాడారు. భారత వైజ్ఞానిక పథకాన్ని ఎగరవేసిన ఖగోళ విజ్ఞాని అన్నారు. సులభంగా అందరికీ అర్థమయ్యే రీతిలో ఖగోళ వైజ్ఞానిక అంశాలను వివరిస్తూ ఎన్నో పుస్తకాలను రచించారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రాములు, వహీద్, కృష్ణ చంద్, ముల్లంగి జ్వానేష, దివ్య,శిరిష, యువరాజ్ పాల్గొన్నారు.

పైసలు ముట్టనిదే పనులు చేయరు!

అవినీతికి నిలయం సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ నార్త్‌జోన్ కార్యాలయం

- మూడు విభాగాల్లోనూ అదే పరిస్థితి
- ఏసీబీకి చిక్కుతున్నా మారని తీరు



సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ కార్యాలయం

సికింద్రాబాద్: సికింద్రాబాద్ నార్త్‌జోన్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ నిర్వహించిన సోదాల్లో అసిస్టెంట్ సిటీ ప్లానర్(ఏసీపీ) విఠల్‌రావు పట్టుబడిన విషయం తెలిసిందే. రెండు భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీచేసేందుకుగాను నిర్మాణ దారుడి నుంచి రూ.8 లక్షలు డిమాండ్ చేసిన టౌన్‌ప్లానింగ్ అధికారి విఠల్‌రావు ఏసీబీ వలకు చిక్కారు. నార్త్‌జోన్ కార్యాలయం, అందులోని సికింద్రాబాద్, బేగంపేట్ జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయాలు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నాయి. జీహెచ్‌ఎంసీలోని మూడు విభాగాలు అవినీతికి నిలయంగా ఉంటుండగా ఇందులో మొదటి స్థానం మాత్రం టౌన్‌ప్లానింగ్ అధికారులది కావడం గమనార్హం. టౌన్‌ప్లానింగ్, హెల్త్ అండ్ శానిటరీ, ట్యాక్స్ విభాగాల సేవలు మొత్తంగా అవినీతి మయమవుతున్నాయన్న విమర్శలు దినదినం ఎక్కువ అవుతున్నాయి.

- ఈ మూడు విభాగాల్లోని అధికారుల అవినీతి బాగోతాలు ఈ ప్రాంత ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. బాధితులు ఏసీబీని ఆశ్రయించిన సందర్భాల్లో మాత్రమే కొందరు అధికారులు పట్టుబడుతుండగా... ఎక్కువ సంఖ్యలోని అధికారులు సొమ్ముచేసుకుంటున్నారు. నార్త్‌జోన్ పరిధిలోని మూడు ప్రధాన విభాగాల్లో తరచూ అధికారులు ఏసీబీ వలకు చిక్కుతున్నా నీతివంతమైన సేవలకు మాత్రం ఇక్కడ బీజం పడడం లేదన్నది వాస్తవం.

టౌన్ ప్లానింగ్ విభాగంలో...

నార్త్‌జోన్ కార్యాలయంతోపాటు రెండు సర్కిళ్ల టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరు రెండేళ్లుగా మరీ అధ్వాన్నంగా తయారైంది. ముఖ్యంగా సికింద్రాబాద్, బేగంపేట డివిజన్లలో టౌన్‌ప్లానింగ్ సెక్షన్ అధికారుల దారుణమైన పనితీరుతో పదకొండు డివిజన్లకు చెందిన ప్రజలు గృహనిర్మాణం చేపట్టాలంటేనే బెంబేలెత్తి పోతున్నారు. అధికారులకు డబ్బులు ముట్టజెప్పడం కోసం గృహనిర్మాణ దారులను మున్షీలు వేధిస్తున్న తీరు విస్మయపరుస్తుంది.

- టౌన్‌ప్లానింగ్ అధికారులే అక్రమ నిర్మాణాలను మున్షీలద్వారా గుర్తించడం, బినామీ పేర్లతో ఫిర్యాదులు చేయించడం, సెటిల్మెంట్ చేసి అందినంత దండుకుంటున్న చర్యలు ఇక్కడి గృహనిర్మాణ దారులకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. రెండు సర్కిళ్ల పరిధిలో డబ్బు చెల్లించనిదే ఎటువంటి నిర్మాణం చేపట్టుకోవడానికి వీలులేని పరిస్థితులు నెలకొంటున్నాయి.

పారిశుద్ధ్య విభాగంలో...

లెక్కాపత్రం లేని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా హెల్త్ డిపార్టుమెంట్ ఉంది. రహదారుల శుభ్రం చేయడం, పరికరాల కొనుగోలు మొదలు అడుగడుగునా ఈ విభాగంలో అవినీతి రాజ్యమేలుతుంది. ఇందులో పర్యవేక్షుడిగా పనిచేసిన కృపాదానం అనే వ్యక్తి, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ వెంకటరమణలను వేర్వేరు కేసుల్లో ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పారిశుద్ధ్య సిబ్బందిలో హాజరు కంటే ఎక్కువ మనుషులను చూపించడం, సూపర్‌వైజర్లను ఇబ్బందులపాలు చేసి అందినంత దండుకోవడం, హోటళ్లు, వ్యాపార సంస్థల నుంచి అందినంత దండుకోవడం ఈ విభాగం అధికారుటు, పర్యవేక్షకులకు దినచర్యగా మారింది.

పన్నుల విభాగంలో...

ఈ విభాగంలో పనిచేసే అధికారులు, సిబ్బంది పనితీరు విపరీత ధోరణిని తలపిస్తుంది. వీరు ప్రభుత్వ సెలవులను కూడా వాడుకోని పరిస్థితి నెలకొంది. ఆదాయం కోసం సెలవు దినాల్లోనూ వీరు విధుల్లో ఉంటుండడం గమనార్హం. పన్నుల మదింపులు, మ్యుటేషన్, ఎల్‌ఆర్‌ఎస్ రుసుము తప్పించుకోవడం కోసం కావాల్సిన పనులన్నీ చేసిపెట్టడంలో వీరు సిద్ధహస్తులు. ఈ క్రమంలోనే ఈ విభాగం అధికారిని ఏసీబీ అధికారులు పట్టుకున్నా పరిస్థితిలో మార్పు లేదు. జీహెచ్‌ఎంసీఉన్నతాధికారులు స్పందించి పై మూడు విభాగాల్లో అవినీతి వ్యవహారాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

నాలుగేళ్లలో ఏసీబీకి పట్టుబడిన అధికారులు

- మహేశ్, టౌన్‌ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్.
- కృపాదానం, శానిటరీ ఇన్‌స్పెక్టర్.
- నిత్యానందం, వాల్యుయేషన్ ఆఫీసర్.
- రాజేశ్, టౌన్‌ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్.
- వెంకటరమణ, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్.
- ట్యాక్సు సూపరింటెండెంట్ ఐలయ్య
- నార్త్ జోన్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ విఠల్‌రావు

నేరుగా ఫిర్యాదు చేయండి

ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు లంచం అడిగిన సందర్భంలో నేరుగా ఏసీబీకి ఫిర్యాదు చేయండి. ప్రజలకు సేవలు అందించడంలో లంచాలు వసూలు చేయడం నేరం. బాధితుల నుంచి ఫిర్యాదులు అందిన సందర్భాల్లో సత్వరమే స్పందిస్తున్నాం. అధికారులు, ఉద్యోగులు లంచం డిమాండ్ చేసిన సందర్భాల్లో 1064 కంట్రోల్ రూం ద్వారా ఏసీబీ అధికారలకు ఫిరయాదు చేయాలి. లేదా 9440446106 వాట్సాప్ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

– శ్రీధర్, ఏసీపీ, అవినీతి నిరోధక శాఖ

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

ముషీరాబాద్: మావోయిస్టు పార్టీతో శాంతిచర్చలు జరపాలని, ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న హత్యాకాండపై సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని సీపీఐఎంఎల్ న్యూడెమాక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కె.గోవర్ధన్ డిమాండ్ చేశారు. శనివారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో జరిగిన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. పహల్గాం హత్యలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని, యుద్ధం వద్దు శాంతిని నెలకొల్పాలని ఉద్ఘాటించారు. పార్టీ జిల్లా కార్యదర్శి జి.ఝాన్సీ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఐఎఫ్‌టీయూ జాతీయ నాయకులు బి.ప్రదీప్, పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు జి.అనసూయ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు అనురాధ, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు ప్రసంగించారు.

ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ



కాచిగూడ: వేసవి సెలవుల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలకు మరింత పదును పెట్టేందుకు నిర్వహించిన ఐదు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. దాదాపు 160మంది ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రీసోర్స్ పర్సన్స్‌గా హాజరైన లక్ష్మీ, ఇందుమతి, వందన, శశికల, లింగయ్య,షహనాజ్, సురేష్, విమలాదేవి, తదితరులను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కోర్స్ డైరెక్టర్ దశరథ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులంతా ఈ విద్యా సంవత్సరం నుంచి తమతమ పాఠశాలల్లో వీటిని అమలు చేసి విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సుతారపు రవీందర్, మందడి వెంకట్‌రెడ్డి, కె.శ్రీనివాస్, దేవదాస్, సాగర్ రెడ్డి, సీతారాంరెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

మురికి వాడల్లో మౌలిక వసతుల కల్పించాలి



బస్తీ వాసులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

నల్లకుంట: నగరంలో మురికి వాడల్లో మరిన్న మౌలిక వసతులు కల్పించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన నల్లకుంట డివిజన్ పరిధి సత్యానగర్, రత్యానగర్ బస్తీలలో పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలో రూ. 40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన, ఆధునికీకరణ చేసిన కమ్యూనిటీ హాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మురికి వాడల్లోని మహిళల కోసం నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నామని, ఇప్పటికే కొన్ని ప్రైవేట్ సంస్థలు నిర్వహిస్తున్నాయని, ఇందులో భాగంగా ఇప్పటికే బర్కత్‌పురలో మహిళల కోసం ఓ స్కిల్ సెంటర్ నిర్వహిస్తున్నామన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు నివాసముండే బస్తీలలో యువతకు నైపుణ్యాల్లో శిక్షణ ఇప్పించేందుకై తాము సిద్ధంగా ఉన్నామన్నారు. యువత నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటే ఉద్యోగావకాశాలు మెరుగు పడతాయన్నారు.

అలీకేఫ్ చౌరస్తా వద్ద మూసీ నదిపై కొత్తగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ రవి కిరణ్‌ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గౌతంరావు, కార్పొరేటర్ అమృత, జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్, జలమండలి జీఎం రామకృష్ణ, ఈఈ ప్రవీణ్ కుమార్, హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి, డీజీఎం కృష్ణ, ఏడీఈ శ్రీనివాస్, నాయకులు ఈశ్వర్,కిషోర్ కుమార్, రాము యాదవ్, నర్సింగ్ రావు, వెంకటేష్ పాల్గొన్నారు.

పూడికతీత పనుల పరిశీలన



కాచిగూడ: రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జీహెచ్‌ఎంసీ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ కోరారు. శనివారం కాచిగూడ డివిజన్, నారాయణగూడ వద్ద హుస్సేన్‌సాగర్ నాలాలో పేరుకుపోయిన పూడికతీత పనులను శనివారం జీహెచ్‌ఎంసీ అధికారులు, సిబ్బందితో కలిసి ఆమె పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ ప్రశాంత్, బల్వీర్, నరేష్, బి.భీమ్‌రాజ్, ఆర్.సంతోష్, సూరి, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్యపు కోటా సీట్లకు డొనేషన్లు వసూలు చేయరాదు

కాచిగూడ: ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో ఆన్‌లైన్ దరఖాస్తుల ద్వారానే యాజమాన్యపు కోటా సీట్లు భర్తీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జి.అనంతయ్య అధ్యక్షతన శనివారం కాచిగూడలో 14 బీసీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కొన్ని ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు డొనేషన్ల పేరుతో కొన్ని కోర్సులకు రూ.10 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు వసూలు చేస్తున్నారని వీటికి అడ్డుకట్ట వేయాలన్నారు. కాలేజీల యాజమాన్యపు కోటా సీట్లను 40 ఉంచి 30 శాతానికి తగ్గించాలని, ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల రేట్ల ప్రకారం ఫీజులు వసూలు చేయాలన్నారు. యాజమాన్యపు కోటా సీట్లకు డొనేషన్లు వసూలు చేయరాదని అన్నారు. యాజమాన్యపు కోటా సీట్లలో బీసీ,ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నీలం వెంకటేష్, అంజి, మోది రాందేవ్, మణికంఠ, గోరిగె మల్లేష్ యాదవ్, సి.రాజేందర్, నిమ్మల వీర్న, జి.కృష్ణయాదవ్, కూనూరు నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

అంబర్‌పేట: డివిజన్‌లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బీ.పద్మావెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం జీహెచ్‌ఎంసీ ఎంటామాలాజీ విభాగం అధికారులు, సిబ్బందితో కలిసి దోమల నివారణపై తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. నివారణ కోసం అందుబాటులో వనరులను వినియోగించుకోవాలని సూచించారు. ప్రధానంగా డివిజన్‌లో ఉస్మానియా యూనివర్సిటీకి అనుకుని ఉన్న డీడీ కాలనీ కొన్ని ప్రాంతాలు, మల్లికార్జున్‌నగర్ ప్రాంతాల్లో దోమల బెడద తీవ్రంగా ఉందని, ఆయా ప్రాంతాలపై దృష్టి సారించాలని ఆమె సూచించారు.

రోజూ ఫాగింగ్ చేయాలి..

చిక్కడపల్లి: కాలనీలు, బస్తీలలో ప్రతి రోజు ఫాగింగ్ చేపట్టాలని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ ఆదేశించారు. శనివారం సాయంత్రం డివిజన్‌లో చేపడుతున్న ఫాగింగ్‌ను ఆమె పరిశీలించి మాట్లాడారు. దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాత సామగ్రి టైర్లు, ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్‌కుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



దోమల నివారణ బృందంతో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్

ఎమ్మెల్సీ కవిత లేఖను సమర్థిస్తున్నాం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు రాసిన లేఖను పూర్తిగా సమర్థిస్తున్నామని రాంనగర్ డివిజన్ బీఆర్‌ఎస్ ఎస్టీసెల్ అధ్యక్షులు, సేవాలాల్ సేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వి.కళ్యాణ్ నాయక్ తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికే ఆమె కేసీఆర్‌కు లేఖ రాసిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ.. నిత్యం కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక పాలనపై కవిత ప్రశ్నిస్తున్నారని మహిళ రిజర్వేషన్ విషయం, అంబేద్కర్ విగ్రహం విషయం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలులో ఇలా అనేక విషయాలపై అధికార పార్టీని ఎండగడుతున్నారన్నారు. కవిత రాసిన లేఖలో అనేక అంశాలు ఉన్నయని, వీటిని కేసీఆర్ చుట్టూ ఉన్న కోవర్టులు గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో దేవేందర్, బాలాజీ, శివ,ప్రేమ్‌కుమార్,నందు, హోబా పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గంలోని సమస్యల పరిష్కరానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గొల్లపూడి డివిజన్ బొంతల బస్తీలో చేపట్టిన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. దశాబ్ద కాలంగా స్థానికంగా నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరంచాలని పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. పైపులైన్ నిర్మాణ పనులు పూర్తయితే వెంటనే రోడ్డు పనులు చేపడతామన్నారు. జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం ముషిరాబాద్ కృష్ణ కాలనీ పార్కును సందర్శించి కాలనీవాసులతో మాట్లాడారు. పార్కులో కావాల్సిన సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం కార్తీక్‌రెడ్డి, సెక్షన్ మేనేజర్ శ్రీధర్, ఏఈ సుభాష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దాస్ తదితరులు పాల్గొన్నారు. ముఠా జైసింహ, శ్రీనివాస్‌రావు, మహ్మద్ అలీ, శంకర్‌గౌడ్, ఉమాకాంత్, కృష్ణ, సాయికుమార్, నర్సింగ్‌రావు, సునీల్ పాల్గొన్నారు.

గుండెపోటుతో హార్టికల్చర్ అధికారి మృతి



విజయ్‌కుమార్

కాచిగూడ: గోల్నాక ప్రాంతానికి చెందిన జీహెచ్‌ఎంసీ హార్టికల్చర్ విభాగంలో అధికారిగా పనిచేస్తున్న కె.విజయ్‌కుమార్ (56) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. విజయ్‌కుమార్‌కు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన పార్థివ దేహానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నివాళులర్పించారు.

రైలు ఢీకొని మహిళ మృతి

కాచిగూడ: రైలు ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం..లలితాబాగ్ ప్రాంతానికి చెందిన లక్ష్మీ (49) కూలీపని చేస్తుంటుంది. శనివారం యాకుత్‌పుర– ఉప్పుగూడ రైల్వే స్టేషన్ల నడుమ పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది.

నకిలీ కన్సల్టెన్సీలపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న దిడ్డి సుధాకర్

కవాడిగూడ: నిరుద్యోగులను మోసం చేస్తున్న మాదాపూర్, గచ్చిబౌలిలోని నకిలీ ఐటీజాబ్ కన్సల్టెన్సీలను మూసివేయాలని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. ప్యూరోపాల్ ఐటీ సంస్థ బాధిత నిరుద్యోగులకు న్యాయం చేయాలని, నకిలీ ఐటీ జాబ్ కన్సల్టెన్సీలను మూసివేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్కు ధర్నా చౌక్‌లో శనివారం ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు ఉన్నాయని, తమ వద్ద శిక్షణ పొందితే ఆయా సంస్థల్లో జాబ్ గ్యారెంటీ అంటూ నిరుద్యోగులను ఆకర్షించి మాదాపూర్‌లోని స్కిల్ హబ్ కన్సల్టెన్సీ సంస్థ మోసపూరితంగా గచ్చిబౌలిలోని ప్యూరోపాల్ ఐటీ సొల్యుషన్స్‌లో ఉద్యోగాలు ఇప్పించిందని, ప్యూరోపాల్, ఐటీ సొల్యుషన్స్ ఒక్కొక్కరి నుంచి రూ. 2 లక్షలు తీసుకొని ఉద్యోగాలు ఇచ్చి రెండు నెలలకే బోర్డు తిప్పేసిందన్నారు. దీంతో దాదాపు 200 మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారని వారికి న్యాయం చేయాలన్నారు. ధర్నాలో లక్ష్మనాయుడు, రాకేష్ రెడ్డి, బాబూలాల్ పవార్, అజీమ్ బేగ్, రాకేష్ రెడ్డి, షాబాజ్, లియాఖత్ ఖాన్, హేమ జిల్లోజు, మదన్‌లాల్, గుత్తా నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.


జమీన్ ప్రాప్తి సంఘర్షణ సమితి నాయకులను విడుదల చేయాలి



ప్రసంగిస్తున్న వేములపల్లి వెంకటరామయ్య


ముషీరాబాద్: పంజాబ్ రాష్ట్రంలోని జమీన్ ప్రాప్తి సంఘర్షణ సమితి నాయకులను అక్కడి రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని సీపీఐఎంఎల్ న్యూడెమాక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకటరామయ్య తీవ్రంగా ఖండించారు. అరెస్టయిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్ నుంచి రాంనగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరామయ్య మాట్లాడుతూ.. పంజాబ్ రాష్ట్రం సంగ్రూర్‌లోని 927 ఎకరాల మిగులు ప్రభుత్వ భూములను భూమిలేని దళితులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పంజాబ్ రాష్ట్రంలో గ్రామకంఠంలో మిగులు ప్రభుత్వ భూములు మూడోవంతు దళితులకు ఇవ్వాలనే చట్టం కూడా ఉందని ఈ చట్టాన్ని అమలు చేయాలని జమీన్ ప్రాప్తి సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో భూపోరాటాలు చేస్తుంటే పంజాబ్ ప్రభుత్వం ఉద్యమకారులను అణచివేసేందుకు పూనుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనురాధ, అరుణ, శివబాబు, అనసూయ, నాగరాజు, నాగరాజు, పద్మ, నవీన్, శ్యామ్, ఝాన్సీ, జయసుధ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి



చిక్కడపల్లి: తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ ఎస్.యాదగిరి, ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రతాప్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 27న ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష చేపడుతున్నామన్నారు. ఈ మేరకు శనివారం కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరాహార దీక్షలో తొలిదశ నుంచి మలిదశ వరకు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, మేధావులు, ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర ప్రసాద్, యాదగిరి, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్, సాయి పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసే వారికి నామినేటెడ్ పదవులు



మాట్లాడుతున్న అనిల్‌కుమార్‌యాదవ్

ముషీరాబాద్: కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం అంకితభావంతో పని చేసే వారికే భవిష్యత్‌లో పార్టీ నామినేటెడ్ పదవులు వస్తాయని, పని చేయని వారు పదవుల నుంచి తప్పుకుని చేసే వారికి అవకాశం ఇవ్వాలని రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ సూచించారు. శనివారం పాశం అనిల్‌కుమార్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన డివిజన్ల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే గ్రేటర్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసేలా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లేందుకు పాటు పడాలన్నారు. వారం రోజుల్లో డివిజన్ల అధ్యక్షులు తమ పరిధిలోని బూత్‌కు ఐదు మంది చొప్పున క్రియాశీల కార్యకర్తల జాబితాను అందజేయాలని సూచించారు. పార్టీ పరిశీలకులు రాచమల్ల సిద్దేశ్వర్ మాట్లాడుతూ.. కష్టపడి అధికారంలోకి పార్టీని తీసుకువచ్చేందుకు నాయకులు, కార్యకర్తలందరూ కష్టపడ్డారని అదే తరహా రాబోయే గ్రేటర్ ఎన్నికల్లోనూ విజయం సాధించేలా పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్పనాయాదవ్, అంజియాదవ్, తిరుమల్, కేశవ్, విజయ్‌కుమార్‌యాదవ్, మనోహర్‌సింగ్, సుదేష్ పాల్గొన్నారు.